





## గ్రామ సచివాలయ సిబ్బంది
## కార్యకలాపాల క్యాలెండర్

# మహిళా సంరక్షణ కార్యదర్శి

కమీషనర్ మరియు డైరెక్టర్, గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ/వార్డు సచివాలయాల శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.





# మహిళా సంరక్షణ కార్యదర్శి

## రోజువారీ కార్యకలాపాల క్యాలెండర్



### ఉదయం

- గ్రామ సచివాలయం పరిధిలో గల అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి (సచివాలయం పరిధిలో గల అన్ని అంగన్ వాడీ కేంద్రాలను వారంలో కనీసం ఒక్కసారైనా సందర్శించాలి)
- అంగన్ వాడీ కేంద్రం పరిధిలో గల అందరు గర్భిణీలు, బాలింతలు మరియు '6' సంవత్సరాల లోపు పిల్లలు, అంగన్ వాడీ కేంద్రంలో నమోదు కానిచో కారణాలు తెలుసుకుని నమోదు అయ్యేటట్టు ప్రోత్సహించాలి.
- YSR అమృత హస్తం మరియు YSR సంపూర్ణ పోషణ పథకాల ద్వారా అందించే పోషకాహారం లబ్ధిదారులందరూ తీసుకునేవిధంగా చూడాలి. లబ్ధిదారులెవరైనా హాజరు కానిచో కారణాలు తెలుసుకుని పోషకాహారం తీసుకునేవిధంగా ప్రోత్సహించాలి.
- అంగన్ వాడీ టీచర్ మొబైల్ అప్లికేషన్ ను గమనించి, బరువు తక్కువ మరియు పోషకాహార లోపం గల పిల్లలను గుర్తించి, మీ సమక్షంలో మరొక్కసారి వారి బరువు మరియు ఎత్తు సరిచూసి వారి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలి

### మధ్యాహ్నం

- గ్రామ సచివాలయం పరిధిలో గల శిశు గృహాలు, స్వధార్ హోమ్స్, ఉజ్వల హోమ్స్, వృద్ధాశ్రమాలు, గర్ల్స్/బోయ్స్ హాస్టల్స్, KGBVs వర్కింగ్-ఉమెన్ హాస్టల్స్, ఆరోగ్యకేంద్రాలను సందర్శించి వారి సమస్యలు తెలుసుకుని మెరుగైన సహాయం అందేలా చూడాలి.
- గ్రామ సచివాలయం పరిధిలో గల పరిశ్రమలు, హెూటల్స్, వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి బాలకార్మికులను గుర్తించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి బడికి పంపేలా ప్రోత్సహించాలి. గృహహింస, లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు మొదలగు చట్టాలు పట్ల అవగాహన కల్పించి అన్ని సంస్థలలో "అంతర్గత ఫిర్యాదుల కమిటీలు" ఏర్పాటు చేసేలా చూడాలి



- గ్రామ సచివాలయం పరిధిలో గల స్కూల్స్, కాలేజెస్ లను సందర్శించి మహిళలు, పిల్లలపట్ల జరిగే నేరాల గురించి లైంగిక వేధింపుల గురించి, ర్యాగింగ్, మత్తు మందుల దుర్వినియోగం, బాల్యవివాహాలు, POCSO మొదలగు చట్టాలు పట్ల అవగాహన కల్పించి, 24/7 హెల్ప్-లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించాలి. వారికి ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్పించాలి.





# మహిళా సంరక్షణ కార్యదర్శి
## రోజువారీ కార్యకలాపాల క్యాలెండర్



### ఉదయం

- రక్తహీనత గల గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికలను
- గుర్తించి, అంగన్ వాడీ టీచర్, ఆశ వర్కర్ తో కలిసి గృహ సందర్శన చేసి వారి కుటుంబ సభ్యులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలి.
- బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టటానికి గ్రామ సచివాలయం పరిధిలో ఏ ఆడబిడ్డకు పెండ్లి చేయాలన్నా వయస్సు నిర్ధారించి అర్హత ధృవీకరణ పత్రం మంజూరు చేయాలి.
- గ్రామ సచివాలయం పరిధిలో అక్రమంగా మద్యం/ నాటుసారా/ కల్లు అమ్మే దుకాణాలును మరియు బహిరంగంగా మద్యం సేవించే స్థలాలను గుర్తించి పై అధికారులకు ఫిర్యాదు చేయవలెను
- స్పందన మరియు ఇతర ఫిర్యాదులపై పూర్తి సమాచారం సేకరించి పై అధికారులకు అందజేయవలెను
- గ్రామ సచివాలయంలో జరిగే మీటింగ్ కు హాజరయి గ్రామ సమస్యలు చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషించాలి.
- సాధారణ విధులతో పాటు అవసరమైన సందర్భాలలో ఇతర ఫంక్షనల్ అసిస్టెంట్ల విధులకు కూడాహాజరగుట

### మధ్యాహ్నం

- కిశోర బాలికలతో సమావేశం నిర్వహించి, యుక్తవయస్సులో వచ్చే శారీరక మార్పుల గురించి అవగాహన కల్పించి, తీసుకోవలసిన పరిశుభ్రత గురించి వివరించాలి. లైంగిక వేధింపులకు గురి అయినప్పుడు, గృహ హింస జరిగినప్పుడు లేదా ఆపత్కాల సమయాలలో, ఆత్మరక్షణ కొరకు నిర్దేశించబడిన హెల్ప్-లైన్ నంబర్స్ గురించి వివరించి. ఆత్మరక్షణ పద్ధతులు/ నైపుణ్యాలను నేర్పించాలి
- నెలలో రెండు సార్లు జరిగే స్వయం సహాయక సంఘాల సమావేశ మునకు (VO మీటింగ్) కు హాజరయి గృహహింస, లైంగిక వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు మొదలగు చట్టాలు పట్ల అవగాహన కల్పించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేయాలి.
- ప్రతీరోజు జరిగే కార్యక్రమాలు గురించి డైరీ లో నమోదు చేసుకుని సంబంధిత అధికారులకు ప్రతీరోజు సాయంత్రం నేరుగా/ఫోన్ ద్వారా తెలియజేయాలి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనడం
- ప్రభుత్వ శాఖాధికారులు మరియు పంచాయతీ కార్యదర్శి కేటాయించిన ఇతర పనులు చేపట్టడం
- ప్రభుత్వ ప్రత్యేక కార్యక్రమాలకు హాజరగుట.




# నెలవారీ కార్యకలాపాల క్యాలెండర్

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| సోమవారం | అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి<br>అంగన్ వాడీ కేంద్రంలో నిర్వహించే పోషకాహార ఆరోగ్య రోజులో పాల్గొని పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణను జరిగేలా చూడటం.<br>ప్రభుత్వ/శాఖాధికారులు కేటాయించిన ఇతర పనులు చేపట్టడం<br>గ్రామ సచివాలయ సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొనుట. | అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి.<br>YSR అమృత హస్తం మరియు YSR సంపూర్ణ పోషణ పధకాల ద్వారా అందించే పోషకాహారం లబ్ధిదారులందరూ తీసుకునేవిధంగా చూడాలి.<br>ప్రభుత్వ/శాఖాధికారులు కేటాయించిన ఇతర పనులు చేపట్టడం.<br>గ్రామ సచివాలయ సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొనుట. | అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి<br>అంగన్ వాడీ కేంద్రం పరిధిలో గల అందరు గర్భిణీలు, బాలింతలు మరియు '6' సంవత్సరాల లోపు పిల్లలు, అంగన్ వాడీ కేంద్రంలో నమోదు కానిచో కారణాలు తెలుసుకుని నమోదు అయ్యేటట్టు ప్రోత్సహించాలి.<br>గ్రామ సచివాలయ సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొనుట. | అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి.<br>గ్రామ సచివాలయ సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొనుట. |





# నెలవారీ కార్యకలాపాల క్యాలెండర్

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| మంగళవారం | సచివాలయం పరిధిలో అక్రమంగా మద్యం/నాటుసారా/ కల్లు అమ్మే దుకాణాలును మరియు బహిరంగంగా మద్యం సేవించే స్థలాలను గుర్తించి పై అధికారులకు ఫిర్యాదు చేయవలెను. పోలీసు స్టేషన్ ను (స్టేషన్ హౌస్ ఆఫీసర్) సందర్శించి నమోదైన కేసులు/ ఎఫ్ ఐ ఆర్ ల వివరాలు సేకరించటం. గ్రామ వాలంటీర్లతో జరిగే సమీక్షా సమావేశాలలో పాల్గొనటం. | సచివాలయం పరిధిలో అక్రమంగా మద్యం/నాటుసారా/ కల్లు అమ్మే దుకాణాలును మరియు బహిరంగంగా మద్యం సేవించే స్థలాలను గుర్తించి పై అధికారులకు ఫిర్యాదు చేయవలెను. పోలీసు స్టేషన్ ను (స్టేషన్ హౌస్ ఆఫీసర్) సందర్శించి నమోదైన కేసులు / ఎఫ్ ఐ ఆర్ ల వివరాలు సేకరించటం. గ్రామ వాలంటీర్లతో జరిగే సమీక్షా సమావేశాలలో పాల్గొనటం. | సచివాలయం పరిధిలో అక్రమంగా మద్యం/నాటుసారా/ కల్లు అమ్మే దుకాణాలును మరియు బహిరంగంగా మద్యం సేవించే స్థలాలను గుర్తించి పై అధికారులకు ఫిర్యాదు చేయవలెను. గ్రామ వాలంటీర్లతో జరిగే సమీక్షా సమావేశాలలో పాల్గొనటం. | సచివాలయం పరిధిలో అక్రమంగా మద్యం/నాటుసారా/ కల్లు అమ్మే దుకాణాలును మరియు బహిరంగంగా మద్యం సేవించే స్థలాలను గుర్తించి పై అధికారులకు ఫిర్యాదు చేయవలెను. గ్రామ వాలంటీర్లతో జరిగే సమీక్షా సమావేశాలలో పాల్గొనటం. షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగల చట్టాలపై వారికి అవగాహన గ్రామ వాలంటీర్లతో జరిగే సమీక్షా సమావేశాలలో పాల్గొనటం. |







# నెలవారీ కార్యకలాపాల క్యాలెండర్

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| బుధవారం | VHND లో పాల్గొని, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరీక్షలు, ANM తో జరిగేలా చూడాలి. రక్తహీనత గల గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికలను గుర్తించి, అంగన్ వాడీ టీచర్, ఆశ వర్కర్ తో కలిసి గృహ సందర్శన చేసి వారి కుటుంబ సబ్యులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలి. స్కూల్స్, కళాశాలలను సందర్శించి మహిళలు, పిల్లలపట్ల జరిగే నేరాల గురించిబీ లైంగిక వేధింపుల గురించి, ర్యాగింగ్, మత్తు మందుల దుర్వినియోగం గురించి అవగాహన కల్పించటం. | VHND లో పాల్గొని, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరీక్షలు, ANM తో జరిగేలా చూడాలి. రక్తహీనత గల గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికలను గుర్తించి, అంగన్ వాడీ టీచర్, ఆశ వర్కర్ తో కలిసి గృహ సందర్శన చేసి వారి కుటుంబ సభ్యులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలి. సచివాలయం పరిధిలో గల స్కూల్స్, కళాశాలలను సందర్శించి మహిళలు, పిల్లలపట్ల జరిగే నేరాల గురించిబీ లైంగిక వేధింపుల గురించి, ర్యాగింగ్, మత్తు మందుల దుర్వినియోగం గురించి అవగాహన కల్పించటం. | VHND లో పాల్గొని, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరీక్షలు, ANM తో జరిగేలా చూడాలి. -రక్తహీనత గల గర్భిణీలు, బాలింతలు మరియు కిశోర బాలికలను గుర్తించి, అంగన్ వాడీ టీచర్, ఆశ వర్కర్ తో కలిసి గృహ సందర్శన చేసి వారి కుటుంబ సభ్యులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించాలి. స్కూల్స్, కళాశాలలను సందర్శించి మహిళలు, పిల్లలపట్ల జరిగే నేరాల గురించి లైంగిక వేధింపుల గురించి, ర్యాగింగ్, మత్తు మందుల దుర్వినియోగం గురించి అవగాహన కల్పించటం. | VHND లో పాల్గొని, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరీక్షలు, ANM తో జరిగేలా చూడాలి. స్కూల్స్, కళాశాలలను సందర్శించి మహిళలు, పిల్లలపట్ల జరిగే నేరాల గురించిబీ లైంగిక వేధింపుల గురించి, ర్యాగింగ్, మత్తు మందుల దుర్వినియోగం గురించి అవగాహన కల్పించటం. అక్రమంగా మద్యం/నాటుసారా/కల్లు అమ్మే దుకాణాలను మరియు బహిరంగంగా మద్యం సేవించే స్థలాలను గుర్తించి పై అధికారులకు ఫిర్యాదు చేయవలెను పోలీసు శాఖలో లభించే పౌర సేవలను సమీక్షించటం |





# నెలవారీ కార్యకలాపాల క్యాలెండర్



| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| గురువారం | సచివాలయం పరిధిలో గల అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి. | సచివాలయం పరిధిలో గల అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి | సచివాలయం పరిధిలో గల అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి | అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి |

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| శుక్రవారం | సచివాలయం పరిధిలో గల పరిశ్రమలు, హొటల్స్, వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించి, కుటుంబసభ్యులతో మాట్లాడి బడికి పంపేలా ప్రోత్సహించాలి. స్పందన మరియు ఇతర ఫిర్యాదులపై పూర్తి సమాచారం సేకరించి పై అధికారులకు అందజేయవలెను. గ్రామ సందర్శన చేసి స్పందన అర్జీలను పరిష్కరించాలి. | సచివాలయం పరిధిలో గల పరిశ్రమలు, హొటల్స్, వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించి, కుటుంబ సభ్యులతో మాట్లాడి బడికి పంపేలా ప్రోత్సహించాలి. స్పందన మరియు ఇతర ఫిర్యాదులపై పూర్తి సమాచారం సేకరించి పై అధికారులకు అందజేయవలెను. గ్రామ సందర్శన చేసి స్పందన అర్జీలనుపరిష్కరించాలి. | సచివాలయం పరిధిలో గల పరిశ్రమలు, హొటల్స్, వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి బాల కార్మికులను గుర్తించి, కుటుంబసభ్యులతో మాట్లాడి బడికి పంపేలా ప్రోత్సహించాలి. గ్రామ సందర్శన చేసి స్పందన అర్జీలను పరిష్కరించాలి. | స్కూల్స్, కళాశాలలను సందర్శించి మహిళలు, పిల్లలపట్ల జరిగే నేరాల గురించి లైంగిక వేధింపుల గురించి, ర్యాగింగ్, మత్తు మందుల దుర్వినియోగం గురించి అవగాహన కల్పించటం. గ్రామ సభ సమావేశంలో పాల్గొనటం. |



# నెలవారీ కార్యకలాపాల క్యాలెండర్

| | మొదటి వారం | రెండవ వారం | మూడవ వారం | నాలుగవ వారం |
|---|---|---|---|---|
| శనివారం | నెలలో రెండు సార్లు జరిగే స్వయం సహాయక సంఘాల సమావేశానికి (VO మీటింగ్) కు హాజరయి గృహహింస, లైంగిక వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్య వివాహాలు మొదలగు చట్టాల పట్ల అవగాహన కల్పించి తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేయాలి. ప్రభుత్వ శాఖాధికారులు కేటాయించిన ఇతర పనులు చేపట్టడం. | స్కూల్స్, కాలేజెస్‌లను సందర్శించి మహిళలు, పిల్లలపట్ల జరిగే నేరాల గురించిబీ లైంగిక వేధింపుల గురించి, ర్యాగింగ్, మత్తు మందుల దుర్వినియోగం, బాల్య వివాహాలు, POCSO మొదలగు చట్టాల పట్ల అవగాహన కల్పించి, 24/7 హెల్ప్ లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించాలి. వారికి ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్పించాలి. పోలీసు శాఖలో లభించే పౌర సేవలను సమీక్షించటం, ప్రభుత్వ శాఖాధికారులు కేటాయించిన ఇతర పనులు చేపట్టడం. | నెలలో రెండు సార్లు జరిగే స్వయం సహాయక సంఘాల సమావేశానికి (VO మీటింగ్) కు హాజరయి గృహహింస, లైంగిక వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు మొదలగు చట్టాల పట్ల అవగాహన కల్పించి తీసుకో వలసిన జాగ్రత్తలు గురించి తెలియజేయాలి. ప్రభుత్వ శాఖాధికారులు కేటాయించిన ఇతర పనులు చేపట్టడం. | అంగన్ వాడీ కేంద్రంను సందర్శించి, సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, పిల్లల హాజరు, అంగన్ వాడీ కేంద్రం ద్వారా అందించే పోషకాహార నాణ్యతను గమనించాలి. ప్రభుత్వ శాఖాధికారులు కేటాయించిన ఇతర పనులు చేపట్టడం. |

గమనిక :


- ప్రతి అర్జీ/ఫిర్యాదును నమోదు చేసి, నిర్ణీత సమయంలో స్పందించవలెను
- ప్రతి అసహజ మరణం / గుర్తుతెలియని మృతదేహాలను గుర్తించి, ఆ సమాచారాన్ని వెనువెంటనే పోలీసులకు మరియు MRO కు తెలియజేయవలెను.
- ప్రతి నెల 30 మరియు 31 తారీఖులలో, షెడ్యూల్డ్ కులాలు/ షెడ్యూల్డ్ తెగల చట్టాలపై షెడ్యూల్డ్ కులాలు/షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి అవగాహన
- రాష్ట్ర/కేంద్ర ప్రభుత్వాలు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొనటం
- ప్రభుత్వ శాఖాధికారులు కేటాయించిన ఇతర పనులు చేపట్టడం



# మహిళా సంరక్షణ కార్యదర్శి

## వార్షిక కార్యకలాపాల క్యాలెండర్

| నెల | కార్యకలాపం |
|---|---|
| జనవరి | జనవరి 24: జాతీయ బాలికల దినోత్సవం<br>జనవరి 26: గణతంత్ర దినోత్సవం |
| ఫిబ్రవరి | మైనర్ బాలికలు, ఆడపిల్లలు, మహిళలు పట్ల ఎటువంటి వేధింపులు జరగకుండా చూడాలి. బాల్య వివాహాల జరగకుండా చూడాలి |
| మార్చి | మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం |
| ఏప్రిల్ | ఈ నెలలో  స్కూల్స్, కాలేజెస్ కు సెలవలు ఉంటాయి కావున, విద్యార్థులు ప్రత్యేక శిక్షణ కొరకు ఎక్కువగా ట్యూషన్ సెంటర్స్ కు వెళ్లటం జరుగుతుంది. వీరి రక్షణార్థం ట్యూషన్ సెంటర్స్ లను సందర్శించి, ఆడపిల్లలపట్ల జరిగే నేరాల గురించి లైంగికవేధింపుల గురించి, ర్యాగింగ్, బాల్యవివాహాలు, POCSO మొదలగు చట్టాలు పట్ల అవగాహన కల్పించి, 24/7 హెల్ప్-లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించాలి. వారికి ఆత్మరక్షణ  నైపుణ్యాలు నేర్పించాలి. |
| మే | మే రెండవ ఆదివారం: మదర్స్ డే (తల్లుల దినోత్సవం)<br>ఈ నెలలో  స్కూల్స్, కాలేజెస్ కు సెలవలు ఉంటాయి కావున, విద్యార్థులు ప్రత్యేక శిక్షణ కొరకు ఎక్కువగా ట్యూషన్ సెంటర్స్ కు వెళ్లటం జరుగుతుంది. వీరి రక్షణార్థం ట్యూషన్ సెంటర్స్ లను సందర్శించి, ఆడపిల్లలపట్ల జరిగే నేరాల గురించి లైంగికవేధింపుల గురించి, ర్యాగింగ్, బాల్యవివాహాలు, POCSO మొదలగు చట్టాలు పట్ల అవగాహన కల్పించి, 24/7 హెల్ప్-లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించాలి.  వారికి ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్పించాలి. |
| జూన్ | జూన్ 12: ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినంఈ నెలలో అన్ని స్కూల్స్, కాలేజెస్ పునఃప్రారంభం అవుతాయి కావున, స్కూల్స్, కాలేజెస్ ను సందర్శించి, ఆడపిల్లలపట్ల జరిగే నేరాల గురించిబీ లైంగికవేధింపుల గురించి, ర్యాగింగ్, బాల్యవివాహాలు, POCSO మొదలగు చట్టాలు పట్ల అవగాహన కల్పించి, 24/7 హెల్ప్-లైన్ నంబర్స్ గురించి అవగాహన కల్పించాలి. వారికి ఆత్మరక్షణ  నైపుణ్యాలు నేర్పించాలి. |



# మహిళా సంరక్షణ కార్యదర్శి
## వార్షిక కార్యకలాపాల క్యాలెండర్

| నెల | కార్యకలాపం |
|---|---|
| జూలై | జూలై 30: 'మానవ అక్రమ రవాణ' వ్యతిరేక దినం |
| ఆగష్టు | ఆగస్టు మొదటివారం: తల్లి పాల వారోత్సవాలు<br>ఆగస్ట్ 15: స్వాతంత్ర్య దినోత్సవం<br>ఆగస్ట్ 21: జాతీయ వృద్ధుల దినోత్సవం |
| సెప్టెంబరు | సెప్టెంబర్ మొదటివారం: జాతీయ పోషకాహార వారోత్సవం |
| అక్టోబరు | అక్టోబర్ 11: అంతర్జాతీయ బాలికా దినోత్సవం<br>అక్టోబర్ 21: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం |
| నవంబరు | నవంబరు 14: అంతర్జాతీయ బాలల దినోత్సవం<br>నవంబరు 20: అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం<br>నవంబరు 25: అంతర్జాతీయ మహిళలపై హింసకు వ్యతిరేక దినం |
| డిసెంబరు | డిసెంబర్ 1: ప్రపంచ ఎయిడ్స్ దినం<br>డిసెంబర్ 5: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం<br>డిసెంబర్ 10: మానవహక్కుల దినోత్సవం |





# జగనన్న సంక్షేమ పథకాల క్యాలెండర్



## మే - 2020



- మే-26న అర్చకులు, పాస్టర్లు, మౌజములకు 5 వేల చొప్పున సాయం
- మే-30వ తేదీన రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం

## జూలై - 2020



- జూలై 1న 1060 కొత్త 104, 108 అంబులెన్స్ ప్రారంభం
- జూలై 8న 27 లక్షల ఇళ్ళ పట్టాల పంపిణీ.
- జూలై 29న రైతులకు వడ్డీ లేని ఋణాలు

## జూన్ - 2020



- జూన్ 4న వై.ఎస్.ఆర్ వాహన మిత్ర.
- జూన్ 10న షాపు ఉన్న నాయి బ్రాహ్మణులు, రజకులు, టైలర్లకు రూ. 10 వేల సాయం.
- జూన్ 17 న వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం
- జూన్ 14 న వై.ఎస్. ఆర్ కాపు నేస్తం
- జూన్ 29 న చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించి రెండో విడత రూ. 450 కోట్లు విడుదల.



## ఆగష్టు - 2020



- ఆగష్టు 3న వై.ఎస్.ఆర్ విద్యా కానుక
- ఆగష్టు 9న గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాల పంపిణీ
- ఆగష్టు 12న వై.ఎస్.ఆర్ చేయూత
- ఆగష్టు 26న వై.ఎస్.ఆర్ హౌసింగ్ నిర్మాణం. 15 లక్షల వై.ఎస్.ఆర్ హౌసింగ్ ఇళ్ళ నిర్మాణం





# జగనన్న సంక్షేమ పథకాల క్యాలెండర్

## 2021

### సెప్టెంబర్ - 2020



- సెప్టెంబర్ 11న వై.ఎస్.ఆర్ ఆసరా.
- సెప్టెంబర్ 25న వై.ఎస్.ఆర్ విద్య దీవెన.

### అక్టోబర్ - 2020



- అక్టోబర్‌లో రెండో విడత రైతు భరోసా.
- అక్టోబర్‌లో హాకర్స్‌కు ఆర్థిక సాయం

### డిసెంబర్ - 2020



- డిసెంబర్‌లో అగ్రిగోల్డ్ బాధితలకు సాయం

### జనవరి - 2021



- జనవరిలో అమ్మఒడి

### ఫిబ్రవరి - 2021




- ఫిబ్రవరిలో వసతి దీవెన, విద్యా దీవెన

### మార్చి - 2021



- మార్చిలో స్వయం సహాయక సంఘ సంఘాలకు వడ్డీ లేని ఋణాలు




కమీషనర్ మరియు డైరెక్టర్, గ్రామ/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ/వార్డు సచివాలయాల శాఖ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.